# Press Clippings appeared on 30/10/2015, ECIL C&MD receives Lifetime Achievement Award




అణుఇంధన రక్షణ విభాగాల్లో సేవలకు గాను ఈసీఐఎల్ సీఎండీ పి.సుధాకర్‌కు ఆటోమేషన్ విభాగంలో జీవిత సాఫల్య పురస్కారం లభించిందని యాజమాన్యం ప్రకటనలో తెలిపింది. ముంబయిలో జరిగిన ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ ఆటోమేషన్(ఐఎస్ఏ)-2015 వార్షిక సదస్సులో ఈ అవార్డును సుధాకర్‌కు అందజేశారు. అమెరికా స్థాపించిన ఐఎస్ఏలో 30 దేశాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. – న్యూస్‌టుడే, కుషాయిగూడ

Eenadu

## ఈసీఐఎల్ సీఎండీకి 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్'




లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకుంటున్న ఈసీఐఎల్ సీఎండీ సుధాకర్

హైదరాబాద్: ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.సుధాకర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును సొంతం చేసుకున్నారు. అణు ఇంధన సంస్థలైన అటామిక్ ఎనర్జీ, డిఫెన్స్, ఏరోస్పేస్‌లలో ఉపయోగించే ఆటోమేషన్ వృద్ధి చేయడంలో ఆయన 35 ఏళ్లుగా చేసిన విశేష కృషిని గుర్తిస్తు ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ ఆటోమేషన్ (ఐఎస్ఏ) ఈ అవార్డును ప్రకటించింది. ముంబైలో జరిగిన ఐఎస్ఏ వార్షిక సదస్సులో ఆయనకు అవార్డును ప్రదానం చేసినట్లు సంస్థ వర్గాలు గురువారం ఓ ప్రకటలో తెలిపాయి.

Sakshi

## ఈసిఐఎల్ పరిశ్రమకు లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు




అవార్డును అందుకుంటున్న ఈసిఐఎల్ సిఎండి సుధాకర్

కాప్రా: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఈసిఐఎల్ పరిశ్రమలకు అరుదైన గౌరవం దక్కింది. ఎలక్ట్రా నిక్, అణు, రక్షణ, అటామిక్ ఎనార్జీ వంటి పలు రంగాల్లో ఉత్తమ సేవాలు అందిస్తున్నందుకు గా ను లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు దక్కింది. ఈ మేరకు ముంబయిలో జరిగిన అటోమెషన్ సమా వేశంలో ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ ఆటోమోషన్ సంస్థ ఈసిఐఎల్ సిఎండి పి.సుధాకర్ అందు కున్నారు.

Mana Telangana

## ఈసీఐఎల్ సీఎండీ సుధాకర్‌కు 2015 లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు




అవార్డు అందుకుంటున్న ఈసీఐఎల్ సీఎండీ సుధాకర్

చర్లపల్లి, అక్టోబర్ 29: ఈసీఐఎల్ చైర్మన్ అండ్ సీఎండీ పి.సుధాకర్‌కు 2015 లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ఇంటర్నేషన్‌ల్ సొసైటీ ఆటోమిషన్(ఐఎస్ఏ) అధికారులు ముంబైలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్‌లో 35ఏళ్లుగా విశిష్ట సేవలు అందించినందుకు అవార్డును అందజేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అణుఇంధన సంస్థకు సంబంధించి యుఎస్ఏ ప్రామాణికంగా మరో 30దేశాల సభ్యత్వం ఉన్న ఇంటర్నేషనల్ సొసైటీ వారు 2015సంవత్సరానికి అవార్డును అందజేయడంపై ఈసీఐఎల్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. అవార్డు రావడం అభినందనీయమని పలు ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొన్నారు.

Namastey Telangana




# ECIL boss receives 'Lifetime Achievement Award' in Automation

OUR BURUEA

The chairman and managing director of Electronics Corporation of India Ltd (ECIL) P Sudhakar was honoured with the 'Lifetime Achievement Award in Automation' by the International Society for Automation (ISA) during the 'Automation India Week 2015' that was held at The Lalit Hotel in Mumbai recently.

The award was presented for Sudhakar's outstanding contribution towards automation in India; he has been working for about 35 years in Control and Automation systems required for atomic energy, defence, aerospace and security sectors of the country.

**The Hans India**